T/AP/2024/0929/688/1180


G.Rajesh
CMD, INB MEDIA GROUP

# INB TIMES

తెలుగు దినపత్రిక | Telugu Daily News Paper




ప్రచురణ: , తెలంగాణ   సంపుటి : 03   సంచిక : 291  ఎడిటర్ : జి.రాజేష్  మంగళవారం 21 ఏప్రిల్ 2026   పేజీలు : 6   వెల రూ. 4.00

# పేదల ఆకలి తీర్చే

## లక్ష్యంతో అన్న క్యాంటీన్లు

- విజయవాడ పటమటలో అన్నక్యాంటీన్ ప్రారంభం
- ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రారంభించామన్న చంద్రబాబు



విజయవాడ,**ఐఎన్‌బిటైమ్స్**

ప్రతి ఒక్కరి కడుపు నిండాలని.. ఎవరూ ఆకలిలో ఉండకూడదనేదే అన్న క్యాంటీన్ల ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అన్న ఎన్టీఆర్.. తిరుమలలో ప్రారంభించిన అన్నప్రసాదం కార్యక్రమం స్ఫూర్తితో ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. సోమవారం విజయవాడ పటమటలో అన్న క్యాంటీన్‌ను సీఎం చంద్రబాబు దంపతులు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేద వారికి కేవలం దానం చేసినట్లుగా కాకుండా, వారు గౌరవ ప్రదమైన వాతావరణంలో.. శుభ్రమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని పొందేలా చూడటమే ఈ కార్యక్రమం ప్రత్యేకత అని చెప్పారు. ?ఇక్కడ ప్రత్యేకమైన క్యాంపస్, కాంపౌండ్‌వాల్, పరిశుభ్రమైన వాతావరణం ఉంటుందని పేర్కొన్నారు.కేవలం రూ.5లకే ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా భోజనం అందిస్తున్నారని వివరించారు. ఆటో డ్రైవర్లు, ముఠా కార్మికులు, రోడ్లు ఊడ్చేవారు, ఇతర సామాన్య ప్రజలకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. ఇస్కాన్ ఫౌండేషన్ వారు సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా చాలా రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్లు పని చేస్తున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇటీవల 62 కొత్త క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. త్వరలోనే మరో 5 క్యాంటీన్లు ప్రారంభించి.. వాటి సంఖ్యను 274 కు చేర్చనున్నామని చెప్పారు.



## మహిళలను ఓడించిన

# డీఎంకేను ఓడించండి

- ఇండి కూటమి నిర్వాకంతో దక్షిణాదికి తీరని నష్టం
- డీఎంకే పాలనలో తమిళనాడు అభివృద్ధి కుంటుపడింది
- డబులింజన్ సర్కార్‌తోనే తమిళనాడు అభివృద్ధి సాధ్యం
- నదుల అనుసంధానం జరిగితే తమిళనాడుకూ లబ్ది
- కోయంబత్తూరు ఎన్నికల సభలో ఏపీ ముఖ్యమంత్రి

తమిళనాడు/కోయంబత్తూరు, **ఐఎన్‌బిటైమ్స్**

మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీఎంకే వ్యతిరేకంగా ఓటేసి మహిళలకు తీరని అన్యాయం చేసిందని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసి మహిళలకు, డీలిమిటేషన్ బిల్లును అడ్డుకుని దక్షిణాది రాష్ట్రాలకు కాంగ్రెస్, డీఎంకే సహా ఇండి కూటమి పార్టీలు పెద్ద ఎత్తున నష్టాన్ని కలిగించాయని ఏపీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం మంచి ఉద్దేశ్యంతో తెచ్చిన బిల్లులను అడ్డుకోవడం ద్వారా ఇండి కూటమి పార్టీలు చేసిన తప్పిదాన్ని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల అభ్యర్థుల తరపున రెండు రోజుల పాటు ప్రచారం చేసేందుకు ఏపీ సీఎం చంద్రబాబు సోమవారం తమిళనాడు వెళ్లారు. అమరావతి నుంచి నేరుగా తమిళనాడులో కోయంబత్తూరుకు చేరుకున్నారు. అక్కడ ఓ ప్రైవేట్ హోటల్లో కోయంబత్తూర్ నగరంలోని వివిధ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలతో సీఎం సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కోయంబత్తూరులోని వివిధ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న ఎన్డీఏ అభ్యర్థులు హాజర్యయారు. కోయంబత్తూరు నార్త్ నుంచి పోటీ చేస్తున్న వానతి శ్రీనివాసన్, కోయంబత్తూరు సౌత్ నుంచి పోటీ చేస్తున్న అమ్మన్ కే.అర్జున్, సింగనల్లూర్ నుంచి పోటీ చేస్తున్న కేఆర్ జయరామన్, కౌండంబాలాయం నుంచి పోటీ చేస్తున్న అరుణ్ కుమార్, సూలూర్ నుంచి పోటీ చేస్తున్న కందస్వామి ఈ సమావేశానికి హాజంయ్యారు. ఎన్డీఏ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. తమిళనాడుతో ఏపీకి ఎన్టీఆర్‌కు, తనకు ఉన్న అనుబంధాన్ని సమావేశంలో వివరించారు. ఎన్టీఆర్ హయాంలోనే తెలుగు గంగ ద్వారా చెన్నైకు నీరిచ్చామని, నదుల అనుసంధానం జరిగితే గోదావరి నీళ్లను తమిళనాడుకు ఇవ్వవొచ్చని సీఎం చంద్రబాబు చెప్పారు. నదుల అనుసంధానానికి ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి జరుగుతోందని, పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు వివరించారు.



# విజయ్-సంగీతలో విడాకుల వ్యవహారం

- కేసు జూన్ 15కు వాయిదా వేసిన కోర్టు
- భరణంపై కోర్టు బయట బేరసారాలు
- ఎన్నికల అఫిడవిట్ ఆధారంగా భరణం డిమాండ్
- 35 కోట్లు మాత్రమే ఇస్తానన్న విజయ్

చెన్నై,**ఐఎన్‌బిటైమ్స్** కోలీవుడ్ స్టార్ హీరో, టీవీకే అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్ గా మారింది. ఒక వైపు రాజకీయంగా ప్రత్యర్థుల నుంచి విమర్శలు, మరోవైపు వైవాహిక బంధంలో ఒడిదుడుకులు ఇప్పుడు దళపతినిఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. విజయ్ భార్య సంగీత దాఖలు చేసిన విడాకుల పిటిషన్ పై చెంగల్పట్టు కోర్టు విచారణను జూన్ 15కు వాయిదా వేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల హీట్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిమాణాలు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే విజయ్ –

సంగీత జంట పరస్పర అంగీకారంతో విడిపోయేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం చైన్నైలో ఇరువురి లాయర్లు కలిసి చర్చించినట్లు సమాచారం.

# కాళేశ్వరం విస్తరణకు రేవంత్ శంకుస్థాపన

## కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎం

## రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

జయశంకర్ భూపాలపల్లి,**ఐఎన్‌బిటైమ్స్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెల్లిన సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకు న్నారు. ఆలయ అభివృద్ధి , మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులపై ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన భూమి



పూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం కాళేశ్వరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం సూచనప్రాయంగా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ తిదితరులు పాల్గొన్నారు. ఆలయ దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు.

గత కొంతకాలంగా వివాదా స్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబా టు, ప్రస్తుత స్థితిగతులు , పునరుద్ధరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## తెచ్చుకున్న తెలంగాణను

# ఆగం చేశారు

- ప్రజలఆశలపై మట్టి కొట్టారు
- అవినీతి అక్రమాలతో నట్టేట ముంచారు హరీష్ రావు
- విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల


2లో

# హర్మ్యూజ్ వద్ద నౌకలకు నేవీ అడ్వైజరీ

- అనుమతి ఇచ్చే వరకు వెళ్లొద్దన భారత నేవీ రష్యా చమురు
- 11 రష్యా బీమా సంస్థలకు భారత్‌లో అనుమతులు మంజూరు
- దిగుమతికి బీమా సంస్థల సేవలకు అనుమతి


2లో

## సంపాదకీయం



# కవిత పార్టీతో బిఆర్ఎస్‌కే దెబ్బ !

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్తపార్టీ ప్రకటన మరో నాలుగు రోజుల్లో రానుంది. ఆమె దూకుడు గా రాజకీయాలు నెరపుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ పేరు ఖాళీగా ఉంది కనుక దానిని ఎవరైనా వాడుకో వచ్చని అన్నారు. అయితే ఈ నెల 25న ఆమె పార్టీ ప్రకటించనున్నారు. అప్పుడే పార్టీ పేరు ఏంటన్నది తెలుస్తుంది. ఈలోగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, బిసిలు లక్ష్యంగా ఆమె చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఇకపోతే టిఆర్ఎస్ పార్టీని పునరుద్దరించే ఆలోచన ఉన్నట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఇటీవల ప్రకటించారు. దీంతో ఇప్పుడు టిఆర్ఎస్ కవితకు దక్కిందా లేదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే తెలంగాణ ఏర్పడ్డ తర్వాత రెండు పర్యాయాలు అధికారం దక్కడంతో అహంకారంతో విర్రవీగడం, ప్రజలను కావాలనే దూరం పెటట్డం, సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని చెప్పడం లాంటివన్నీ ప్రజలు గమనించారు. బుద్ది చెప్పాలన్న నిర్ణయానికి వచ్చిన ప్రజలు కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలో కూడా జగన్ ఇలాగే నిరంకుశంగా పాలించారు. సొంత డబ్బా కొట్టుకోవడం, సొంత ప్రయోజాలే పాలనగా చూడడం, మద్యం, ఇసుక, మట్టి మాఫియాలు పెరగడం వంటి కారణాలన్నీ తోడయ్యాయి. ప్రజాధనంతో విశాఖలో ఇంద్రభవనాలు కట్టుకోవడం వంటివన్నీ ఎదురుదెబ్బతీసాయి. అందుకే 11 సీట్లకే పరిమితం చేశారు. పాలకులు ఒళ్లు దగ్గరపెట్టుకుని పాలించాలి. తెలంగాణలో ఇప్పుడు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు కూడా ఇదేవిధంగా పనిచేస్తున్నారు. పైకి ప్రజాపాలన అని చెప్పి ప్రకటనలు చేయడం తప్ప, ఒక్క అభివృద్ది పని జరగడం లేదు. ఇది రేవంత్ కూడా గుర్తించాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీకి కూడా ఇదే గతి పడుతుంది. ఇకపోతే అపర చాణక్యుడిగా పేరొందిన కేసీఆర్ 2023 ఎన్నికల్లో ఓడిపోయాక కనసీం అసెంబ్లీకి రావడం లేదు. ప్రజల్లోకి రావడం లేదు. ఠంచన్‌గా జీతాలు మాత్రం పొందుతున్నారు. ఈ క్రమంలో పార్టీ పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చే విషయం పరిశీలిస్తున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చాలనుకున్నప్పుడు అది సరైన నిర్ణయం కాదని వచ్చిన విమర్శలను పట్టించుకోలేదు. సరికదా జాతీయ పార్టీగా ప్రకటించి పలు రాష్ట్రాల్లో ఊరేగారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చాలనుకోవడం ఆత్మహత్యాసదృశం అవుతుందని వచ్చిన హెచ్చరికలను పెడచెవిన పెట్టారు. తెలంగాణ అన్న పేరుకు దూరమవడం తెలివి తక్కువ నిర్ణయమని గుర్తించలేకపోయారు. పార్టీలోని మెజారిటీ నాయకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉండేవారు. అయితే ఎవరూ నోరు విప్పడానికి సాహసించలేకపోయారు. భిన్నాభిప్రాయాలను కేసీఆర్ ప్రోత్సహించేవారు కాదు. ఎవరు కూడా ఆయన నిర్ణయాలను నిలదీసే ధైర్యం చేసేవారు కాదు. ఇది పార్టీలో ప్రజాస్వామ్యం లేదనడానికి నిదర్శనం. కెసిఆర్ చెప్పిందే వేదం అన్నట్లుగా పార్టీ నడిచింది. ప్రాంతీయ పార్టీల్లో ఇది సహజమే అయినా ఆలోచనలను పంచుకోవాలి. కేసీఆర్‌లో అపర చాణుక్యుడని, అనేక తెలివితేటలు ఉన్నాయని, ఆయన వేసే రాజకీయ ఎత్తుగడలకు తిరుగుండదని, ఆయన ఎలా చెబితే అలాగే జరుగు తుందని నమ్మే స్థితికి పార్టీ నేతలు వచ్చారు. ఈ కారణంగానే తెలంగాణ రాష్ట్ర సమితిని జాతీయ పార్టీగా విస్తరించి భారత రాష్ట్ర సమితి పేరిట ఇతర రాష్ట్రాలలో కూడా పోటీ చేసి తగినన్ని సీట్లు గెలుచుకొని కేంద్రంలో చక్రం తిప్పుతానని కేసీఆర్ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఇతర ప్రాంతీయ పార్టీల నాయకులను కలిసి తనకుతాను అతిపెద్ద నాయకుడిగా ఊహించుకున్నారు. జాతీయ రాజకీయాల పేరుతో నేల విడిచి సాము చేసిన కెసిఆర్ బొక్కబోర్లా పడ్డారు. తెలంగాణను బాగుచేయకుండా, అవినీతికి గేట్లు తెరిచి, జాతీయ రాజకీయాలు అంటూ కేసీఆర్ ఊరేగడాన్ని తెలంగాణ సమాజం కూడా హర్షించలేదు. ఫలితంగానే 2023లో కెసిఆర్ ఓడించారు. పార్టీలో సమష్టి నిర్ణయాలు, ఆలోచనలకు తావులేకుండా చేయడం వల్లనే కేసీఆర్ రాజకీయంగా దెబ్బతిన్నారు. దీనికితోడు తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఉన్న వారిని బయటకు తరిమేశారు. తమకు తిరుగు లేకుండా చూసుకున్నారు. పార్టీలో పోరాటం చేసిన వారెవరూ లేకుండా చేయడం వల్లనే బీఆర్ఎస్‌కు ప్రస్తుత దుస్థితి ఏర్పడింది. తండ్రీ, తనయులదే పెత్తనంగా సాగింది. ఇద్దరు నేతల్లో నియంతృత్వ పోకడలు పెరగడంతో సమష్టి నిర్ణయాలకు ఆస్కారం లేకుండా పోయింది. అధికారంలో ఉన్నప్పుడు తప్పులు చేశామని ఇంత కాలానికి కేటీఆర్ అంగీకరించారు. ఇదొక శుభ పరిణామం. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో, అతిశయంతో వ్యవహరించిన వారికి గుణపాఠాలు తప్పవు. ఎన్టీఆర్ అంతటి నాయకుడు కూడా ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ ఉదంతాలు తెలిసి కూడా కేసీఆర్ అదే బాటలో అహంభావంతో వ్యవహరించారు. నేల విడిచి సాము చేశారు. పరాజయం మూటగట్టుకున్నారు. ఏ పార్టీకైనా బలమైన నాయకుడు ఎంత ముఖ్యమో స్వతంత్రంగా ఆలోచించి ప్రజాభిప్రాయాన్ని అధినాయకుడికి నిక్కచ్చిగా చెప్పగలిగిన నాయకులు కూడా అంతే అవసరం. కేవలం కొడుకు, అల్లుళ్లను పట్టుకుని వేలాడడం వల్లనే ఈ దుస్తితి ఏర్పడింది. కూతరు కవిత బయటకు పోయింది. ఆమె పార్టీ పెడితే మొదట దెబ్బతినేది కూడా బిఆర్ఎస్ అని గుర్తించాలి.


# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

ఖమ్మం,ఏప్రిల్20 గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్ఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాళేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారం లో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేధనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూం ఇష్టంతో, కమిషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు.

తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు. 'మీ దోపిడీ, అవినీతిని గుర్తించి ప్రజలు మీకు చరమగీతం పాడారు. బతికి ఉండగా మీరు అధికారంలోకి రారు' అని స్పష్టం చేశారు. 'హరీశ్‌కు అక్కడ టీఆర్ఎస్‌లో స్థానం లేదు. మొన్న వరంగల్ మీటింగ్‌లో కూడా నిన్ను పక్కన పెట్టారు. కనీసం నీ ఫోటో కూడా వరంగల్‌లో లేదు. కాళేశ్వరరావు పేరు పెట్టుకున్న నీకు కాళేశ్వరం ప్రారంభోత్స వానికి కనీసం పిలుపు లేదు. అక్కడ నీకు చోటు లేదు. రెండేళ్ల క్రితం మంత్రివర్గంలో నీ పేరు లేదని గుర్తు చేశారు. రుణ మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర సృష్టించారని మంత్రి తుమ్మల వెల్లడించారు. 21 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. రుణ మాఫీపై విమర్శలు చేసే హక్కు హరీశ్‌కు లేదన్నారు. భారతదేశంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కబ్జాలు, కమిషన్ల గురించి బీఆర్ఎస్‌కు తెలిసినంత ఏ పార్టీకి తెలియదన్నారు. సిద్దిపేటలో ఆరు నెలల్లో అత్యాధునిక టెక్నాలజీతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని చెప్పారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు . అవినీతి పరుల విమర్శలు, శాపనార్థాలు పట్టించుకోమని స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనలో అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని, రాష్ట్రంలో అన్ని వర్గాలు, అన్ని జాతులకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# హర్మూజ్ వద్ద నౌకలకు నేవీ అడ్వైజరీ

న్యూఢిల్లీ,ఏప్రిల్20 హర్మూజ్ జలసంధిలో భారత జెండాతో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ బలగాలు కాల్పులు జరిపిన నేపథ్యంలో భారత పతాక నౌకలకు మన నౌకదళం అడ్వైజరీ జారీ చేసిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. లారక్ ఐలాండ్‌కు దూరంగా ఉండాలని, తమనుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతే హర్మూజ్‌లో ప్రయాణించాలని నేవీ పేర్కొంది. ఆ జలసంధిని దాటేందుకు వేచి ఉన్న నౌకల భద్రతను నిర్ధారించేందుకే ఈ సూచనలని. లారక్ ద్వీపం హర్మూజ్‌కు సమీపంలో ఉంటుంది. యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి 11 నౌకలు ఈ జలమార్గాన్ని దాటాయి. దానిని దాటిన చివరి ట్యాంకర్ దేశ్ గరిమ . అదే రోజు జగ్ అర్ణవ్, సన్మార్ హెరాల్డ్ ఈ మార్గంలో ప్రయాణిస్తుండగా.. ఇరాన్ బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనను విదేశాంగశాఖ ఖండించిన సంగతి తెలిసిందే. భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి ఈ ఘటనపై నిరసనను తెలియజేసింది. గతంలో తమ దేశానికి బయల్దేరిన అనేక నౌకల సురక్షిత ప్రయాణానికి ఇరాన్ సహకరించిందని ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఇకపోతే భారత్‌కు చమురు సరఫరాలో ఆటంకాలు లేకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. తాజాగా రష్యా నుంచి చమురు దిగుమతికి అవసరమైన బీమా సేవలను విస్తృతం చేయాలని నిర్ణయించింది. దీనిలోభాగంగా 11 రష్యా బీమా సంస్థలకు భారత్‌లో అనుమతులు మంజూరు చేసింది. వాస్తవానికి ఈ సంస్థలు నౌకా రవాణాలో బీమాలను అందించే పీ అండ్ ఐ క్లబ్స్ (ప్రొటెక్షన్ అండ్ ఇండెమ్నిటీ)లో మెంబర్స్ కాకపోవడం గమనార్హం. ఇరాన్–అమెరికా పోటీపడి హర్మూజ్‌ను దిగ్బంధించడంతో చమురు నౌకలు ఈ జలసంధిని దాటడం చాలా కష్టంగా మారింది. మరోవైపు రష్యాకు చెందిన చాలా చమురు నౌకలు ఈ మార్గంలో కాకుండా ఎర్ర సముద్రం మీదుగా ఆసియాలోని తమ గమ్యస్థానాలకు చేరతాయి. అందుకే భారత్ మాస్కో వైపు మొగ్గు చూపింది. వీటిల్లో గ్యాస్‌ప్రోమ్ ఇన్యూరెన్స్, రోస్‌గోస్‌ట్రాక్, బ్యాలెన్స్, సోగ్లాసీ, ఉగోరియా గ్రూప్, స్బెర్‌బ్యాంక్, ఏఎస్‌టీకే బీమా



సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోళ్లకు గత వారం అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ కూడా అనుమతులను పొడిగించింది. ఐరోపా కేంద్రంగా పనిచేసే 'ఇంటర్నేషనల్ గ్రూప్ ఆఫ్ పీఅండ్‌ఐ క్లబ్స్' సంస్థే థర్డ్‌పార్టీ, పొల్యూషన్, కార్గో డ్యామేజ్ వంటివి కవర్ చేస్తూ అత్యధికంగా బీమా పాలసీలు ఇస్తాయి. ప్రపంచ సముద్ర రవాణాలో ఈ సంస్థ వాటా 87శాతం వరకు ఉంది. అమెరికా ఆంక్షలు ఉన్న నేపథ్యంలో ఈ సంస్థ రష్యా నౌకలకు బీమా పాలసీలు ఇవ్వదు.

# ప్రజలకు సేవచేయడమే బాబు తపన


కొడుకు అయినందుకు గర్విస్తున్నా
ఎక్స్ వేదికగా లోకేశ్ వెల్లడి
టిడిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు

అమరావతి,ఏప్రిల్ 20 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం తన ఎక్స్ ఖాతాలో ఎమోషనల్ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన స్ఫూర్తిదాయకమైన నాయకుడు. ఆయనను 'నాన్న' అని పిలిచే అదృష్టం నాకు ఉందని అన్నారు.

ఏళ్లు గడిచే కొద్దీ ప్రజాసేవపై చంద్రబాబు తపన మరింత బలపడుతోంది. అనుభవం, దూరదృష్టితో ముందుండి నడిపిస్తున్న తీరు ఆదర్శప్రా యం. కష్టసమయంలో పట్టుదల, ప్రజల పట్ల అంకితభావం మార్గదర్శకంగా నిలుస్తు న్నాయి. చంద్రబాబు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా' అని లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీడీపీ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు, సంబరాలతో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య, టీడీ జనార్దన్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం పుట్టినరోజు వేడుకల్లో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు 76 కేజీల కేక్ కట్ చేశారు. సీఎం చంద్రబాబుకు బర్త్‌డే విషెస్ తెలియజేస్తూ రెండు ప్రత్యేక పాటలను ఆవిష్కరించారు.

# జపాన్‌లో భారీ భూకంపం

రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు
సునామీ హెచ్చరిక జారీ



టోక్యో,ఏప్రిల్20 జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైంది. దీంతో సునామీ హెచ్చరిక జారీ చేశారు. భూ ప్రకంపనల తీవ్రత కారణంగా వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న టోక్యో వరకు పెద్ద భవనాలు కంపించాయి. మూడు మీటర్ల అంటే సుమారు 10 అడుగుల ఎత్తు వరకు అలలు ఎగసిపడే అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థ సునామీ హెచ్చరిక జారీ చేసింది. తొలి సునామీ అలలు వెంటనే ఉత్తర తీరాన్ని చేరుకోవచ్చని వాతావరణ సంస్థ తెలిపింది. సునామీ అలలు పదేపదే తాకే అవకాశం ఉందని.. హెచ్చరికను ఉపసంహరించుకునే వరకు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. సంక్షోభ నిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# నాడు తండ్రి వేసిన పునాది.. నేడు తనయుడు తీర్చిన విద్యార్థుల ఇబ్బంది

ఐ ఎన్ బి టైమ్స్ మైలవరం ఏప్రిల్ 20:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామా రావు సారథ్యంలో అప్పటి వ్యవసాయ శాఖామాత్యులు వసంత నాగేశ్వరరావు ఒక గొప్ప దార్శనికతతో ముందడుగు వేశారు. వెనుకబడిన వర్గాల ఆడబిడ్డలు అక్షర జ్ఞానంతో, ఆత్మగౌరవంతో బతకాలన్న ఆశయంతో కుంటముక్కల గ్రామంలో ఈ గురుకుల భవనాలకు ఆనాటి ముఖ్యమంత్రి సహకారంతో పునాది వేశారు. కాలం మారుతున్నా ఆ పునాది అక్షర జ్యోతిని వెలిగిస్తూనే ఉంది. సరిగ్గా 38 ఏళ్ల తర్వాత, అదే తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, తన తండ్రి వేసిన అడుగులో అడుగు వేస్తూ అదే అక్షర యజ్ఞాన్ని మరో స్థాయికి తీసుకెళ్ళే లా బాధ్యతని తన బుజాలకెత్తుకున్నారు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.నేను సర్కారు బడి బిడ్డనే.. ఆకాశమే మన హద్దుసాధారణంగా నాయకులు పాఠశాలలకు వెళ్తే ఉపన్యాసాలు ఇచ్చి వస్తారు. కానీ వసంత కృష్ణప్రసాద్ శైలి ప్రత్యేకం. ఇటీవల(జనవరి లో)ఈకళాశాల నుసందర్శించిన పుడు ఆయన కేవలం ఎమ్మెల్యేగా కాకుండా, తాను కూడా ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థినే అనే కోణంలో అక్కడి విద్యార్థినులతో మమేకమయ్యారు. “నేను కూడా మీలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వాడినే! నాతో పాటు చదువుకున్న నా మిత్రులు నేడు ఎంతోమంది ఉన్నత శిఖరాల్లో ఉన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదివితేనే గొప్పవారవు తారనే అపోహ వద్దు, పట్టుదల ఉంటే మనం ప్రపంచాన్ని జయించగలం అంటూ ఆయన నింపిన ఆత్మస్థైర్యం విద్యార్థుల్లో కొత్త వెలుగులు నింపింది. అక్కడ వసతి గృహాలు లేక విద్యార్థినులు పడుతున్న అవస్థలను స్వయంగా చూసి చలించిన ఎమ్మెల్యే, ఆ కష్టాన్ని తన కష్టంగా భావించి తక్షణమే కార్యాచరణకు దిగారు.

లోకేష్ మెరుపు వేగంతో స్పందన.. కూటమి ప్రభుత్వ సానుకూలతవిద్యార్థినుల వసతి కోసం డార్మిటరీ నిర్మాణం అత్యవసరమని గుర్తించిన వసంత కృష్ణప్రసాద్, దాని కోసం రూ. 4 కోట్లు అవసరమని సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో లెక్క తేల్చారు. ఈ సమస్యను తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. లోకేష్ సానుకూలంగా స్పందించడమే కాకుండా, విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా మెరుపు వేగంతో ఫైల్ కదిలించి నిధులు మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం విద్యకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ప్రామాణికంగా వెంటనే రూ. 3 కోట్ల నిధులను మంజూరు చేశారు.కేవలం 3 నెలల్లోనే ఈ స్థాయిలో నిధులు తీసుకువచ్చి గురుకులం అభివృద్ధి కి తోడ్పాటుని వ్వడం పేద విద్యార్థులకు విద్య అందించే విషయంలో కూటమి ప్రభుత్వానికి ఉన్న తపన, విద్యా శాఖ మంత్రి లోకేష్ దూకుడుకు నిదర్శనంగా నిలిచాయిచరిత్రలో ఎన్నడూ లేని దాతృత్వం.. సొంత నిధి కోటి రూపాయలు?ప్రభుత్వ నిధులు



మంజూరైనా, మిగిలిన నిధుల కోసం పనులు ఆగకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తన ఉదారతను చాటుకున్నారు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తన సొంత సంస్థ ‘వసంత ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్’ నుండి జూ= నిధుల రూపంలో ఏకంగా కోటి రూపాయలను ఆయన ప్రకటించారు. ఒక ప్రజాప్రతినిధి తన సొంత సొమ్మును ఇంత భారీగా ప్రభుత్వ విద్యా సంస్థకు వెచ్చించడం రాష్ట్ర చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టం. దీనికి తోడు రూ. 40 లక్షలతో రహదారి, రూ. 70 లక్షలతో టైల్స్ ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యే కృషి అనిర్వచనీయం.

రాష్ట్ర స్థాయిలో విజయకేతనం.మీ కోసం ఎంత దూరమైనా వెళ్తా” అని వసంత కృష్ణప్రసాద్ ఇచ్చిన భరోసాను విద్యార్థులు నిజం చేశారంటే వారిలో ఎమ్మెల్యే ఎంత స్ఫూర్తిని నింపారో ఒక్క సారి ఫలితాలను చూస్తే అర్థమవుతుంది.వీజ విభాగంలో 988 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల పరంగా రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

# భూసేకరణ పక్రియను నిలుపుదల చేయాలంటూ రైతులు ఆందోళన.

ఐ ఎన్ బి టైమ్స్ సత్యవేడు ఏప్రిల్ 20: బలవంతపు భూసేకరణ ప్రక్రియను నిలుపుదల చేయాలంటూ బాధిత రైతులు పలువురు ఆందోళనకు దిగారు. సోమవారం మండల పరిధిలోని ఇరుగుళం, పెద్ద ఈటిపాకం,కొల్లడం,రాచపాలెం తదితర గ్రామాలకు సంబంధించిన రైతులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట బలవంతపు భూసేకరణ ప్రక్రియపై ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రైతులు విజయశంకర్ రెడ్డి,సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2025 ఏప్రిల్లోనే భూసేకరణ వ్యతిరేకిస్తూ అప్పటి జిల్లా కలెక్టర్ను కలిసి వినతి అందించామన్నారు.అయితే అప్పటినుంచి కనీసం గ్రామసభలు కూడా నిర్వహించకుండా రైతుల సమస్యలను తెలుసుకోలేదన్నారు. అయినా కూడా దీనిపై అధికారులు ముందుకెళ్లి ఫారం 6( ఏ),ఫారం 7 డిక్లరేషన్ ఇవ్వడం అన్యాయం అన్నారు. ప్రస్తుతం రైతుల అనుమతులు లేకపోయిన అవార్డు ఎంక్వయిరీ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.2013 భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా భూ సేకరణ ప్రక్రియను చెప్పడం సమంజసం కాదన్నారు.2006లో అప్పట్లో జరిగిన భూసేకరణలో శ్రీసిటీకి 7246 ఎకరాలు కేటాయించినట్టు వారు గుర్తు చేశారు. ఇందులో చెరివి, మల్లవారిపాలెం, ఆరూరు తదితర గ్రామాల నుంచి 1000 ఎకరాలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. ఇందులో కొన్ని కంపెనీలు పెట్టొచ్చు అన్నారు. అయితే దీన్ని విస్మరించి కొత్తగా భూసేకరణ ప్రక్రియలో రైతుల భూములను తీసుకోవడంలో ఆంతర్యం ఏమిటో బోధపడడం లేదన్నారు.ప్రస్తుతం రాచపాలెం,ఇరుగుళం వంటి ప్రాంతాల్లో ఎకరా భూమి దాదాపు కోటి రూపాయలు నుంచి రెండున్నర కోట్ల వరకు ధర పలుకుతున్నట్టు వివరించారు.

అయితే దీనికి భిన్నంగా ఏపీఐఐసీ రైతులకు కంటి తుడుపుగా పరిహారం చెల్లించడానికి రంగం సిద్ధం చేయడంతో పాటు బలవంతపు భూసేకరణకు శ్రీకారం చుట్టడం ఇక్కడ రైతులను వీధిపాలు చేయడమే అన్నారు.పైగా శ్రీసిటీ ఏర్పాటు తర్వాత ఈ ప్రాంతంలో భూ రిజిస్ట్రేషన్పై నిషేధం విధించింది అన్నారు. తద్వారా రిజిస్ట్రేషన్ ఏవి జరగకపోవడంతో 20 సంవత్సరాల క్రితం జరిగిన రిజిస్ట్రేషన్ ప్రాతిపదిగా తీసుకొని ఏపీఐఐసీ రైతులకు పరిహారం నిర్ణయించడం సబబుగా లేదన్నారు పైగా వేలాది మంది రైతులు భూమిని జీవనాధారంగా చేసుకుని బతుకు సాగిస్తున్నట్టు వారు చెప్పారు.అందువల్ల ఎట్టి పరిస్థితులలోనూ ఏపీఐఐసీకి భూములు ఇచ్చేది లేదన్నారు. ప్రస్తుతం 2500 ఎకరాలను భూసేకరణ చేయడానికి రెవిన్యూ యంత్రాంగం దిగిందన్నారు. అయితే బలవంతపు భూసేకరణ ప్రక్రియకు స్వస్తి పలకాలని వారు డిమాండ్ చేశారు.బలవంతపు భూసేకరణకు దిగితే నుంచి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అందువల్ల రైతులు అభిప్రాయాలను తెలుసుకోకుండా బలవంతపు భూసేకరణ నిలుపుదల చేయాలని








కోరారు. దాదాపు గంటపాటు ప్లేకార్డులను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. తదనంతరం రైతులు స్థానిక తహసిల్దార్ శివప్రసాద్కు వినతిపత్రం అందించారు. రైతుల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని శివప్రసాద్ హామీ ఇచ్చారు.అంతకుమునుపు రైతులు బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు నిరంజన్ రెడ్డి,కాశీ ప్రతాపరెడ్డి, శ్రీరామ చంద్రారెడ్డి ,బాలసుందరం రెడ్డి, హరినాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటాచలం రెడ్డి, పద్మ, శశికళ, సుప్రియ, వరలక్ష్మి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సత్యవేడులో ఘనంగా సీబీఎన్ జన్మదిన వేడుకలు

ఐ ఎన్ బి టైమ్స్ సత్యవేడు ఏప్రిల్ 20: ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలను సత్యవేడులో టీడీపీ మండల అధ్యక్షుడు పరుచూరి శివకుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా న్విహించారు. సోమవారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద టిడిపి మండల అధ్యక్షులు శివకుమార్ పార్టీ శ్రేణులతో కలిసి మొదట ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.కేక్ కట్చేసి అందరికీ పంచిపెట్టారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న చంద్రబాబుకు కలియుగ వెంకటేశ్వస్వామి ఆశీస్సులు తోడుగా ఉండాలని,ఆయన ఆయురోరా గ్యా లతో ఉంటూ రాష్ట్ర ప్రగతిని ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన కొనసాగుతు న్నట్టు ఆయన గుర్తు చేశారు.దూరదృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తూ రైతు యువత సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పరిపాలనలో ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టి, పారదర్శక పాలనకు నాంది పలికిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ, పెట్టుబడుల ఆకర్షణ, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అనేక రంగాల్లో సీఎం చూపిన దూరదృష్టి రాష్ట్ర ప్రగతికి బాటలు వేసిందని ఆయన అన్నారు.ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న నాయకుడిగా చంద్రబాబు నాయుడు నిలిచారని వివరించారు.ప్రజా హితం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడిగా చంద్రబాబు నాయుడు ప్రత్యేక గుర్తింపు పొందారని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పదంలో పయనిస్తుందని ఆయన చెప్పారు.అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకుని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలువురికి పండ్లు,రొట్టెలను పంపిణీ చేశారు.అంతకుమునుపు గంగ మిట్ట వద్ద








కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పరమశివం, ఎంపీటీసీ బీబీఎస్ రెడ్డి,చంద్రశేఖరెడ్డి,పామాంజి వాసు, కృష్ణయ్యయాదవ్,మురళి (చికెన్ చిన్న)లోక య్య రెడ్డి, బాలరాజు ,అమాసరెడ్డి,రాధయ్య ,శివానందం, హేమభూషణం, కుబేంద్రన్,డిలీప్, దయ,వినాయగం, కాటయ్య, మధు, చంద్రశేఖర్, డేవిడ్ తదితరులు-పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యం గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతమే కీలకం




ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఏప్రిల్ 20:

భారతీయ జనతా కిసాన్ మోర్చా ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం నందిగామ లోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలంటే ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని తెలిపారు. గ్రామ కమిటీలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తే గ్రామ, మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పార్టీ నిర్మాణం పటిష్టమవుతుందని అన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని సూచించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ అనేక కీలక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయడం ద్వారా పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని అన్నారు.ఎన్టీఆర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామంలో త్వరితగతిన గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని, పార్టీని రాష్ట్రంలో నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేబాధ్యతకార్యకర్తలదేనని తెలిపారు.కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మి మాట్లాడుతూ, గ్రామ కమిటీలు పార్టీ అభివృద్ధికి పునాది వంటివని, వీటి ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవి మాట్లాడుతూ, వ్యవసాయదారులకు మార్కెట్ యార్డుల ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోసాని గురునాథం, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పోరుగొండి నరసింహారావు, నందిగామ పట్టణ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు, చందర్లపాడు మండల అధ్యక్షులు గుప్తా బాలకృష్ణ, మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షులు కొత్త సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినవేడుకలు



ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల ఏప్రిల్ 20:మన రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ తన యావత్ జీవితాన్ని రాష్ట్ర ప్రజలకు అంకితం చేసినఏకైక ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకులుమన జాతీయ నాయకులురాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరేనని రాష్ట్ర మార్కెటింగ్ యాడ్ సంక్షేమ సంఘ కమిటీ ఉపాధ్యక్షులు స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు తెలియజేశారు. జాతీయ నాయకులురాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మార్కెటింగ్ యార్డ్ఉపాధ్యక్షులు స్థానిక మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు కూటమి నాయకులనడుమ భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రజల శ్రేయసే కు 75 ఎండ్ల.నుంచి కష్టపడుతున్న సీఎం చంద్రబాబు గారి జీవన విధానం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. మన ఆంధ్రప్రదేశ్ కు ఇటువంటి నాయకుడు లభించడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం మన రాష్ట్రానికి పునర్జీవం పోసేందుకు రెండు ప్రధాన అంశాలు తీసుకోవడం జరిగిందన్నారు.1 అమరావతి రాజధాని ఏర్పాటు .2. పోలవరం బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయడం రాష్ట్ర ప్రజానీకానికి అదృష్టదాయకమన్నారు. అటువంటి మహానాయకులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోగంటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం రామకృష్ణ సొసైటీ అధ్యక్షులు గుత్తరత్నం నన్నపనేని నరసింహారావు టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా కిషోర్ బాబుక్లస్టర్ ఇంచార్జ్ తడప నేనీ లక్ష్మణరావు జనసేన మండలపార్టీ అధ్యక్షులు నాయని సతీష్ దేవి రెడ్డి శ్రీనివాసరావు విజయవాడ పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు వేమా వెంకట్రావు మైనార్టీ నాయకులు ఎండి అల్లి పాషామండల నన్నపనేని బాబు టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్ మల్నేడి
వాసు నాని పరిటాల రాము కుక్కల శ్రీను రెడ్డిమండల ప్రధాన కార్యదర్శి షేక్ జానీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శేషం కనకరత్నం మండలతెలుగు యువత అధ్యక్షులు గుదే నరేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ మండల బీసీ సెల్ అధ్యక్షులు గూడవల్లి గణేష్ రొంపిచర్ల శ్యాము తేలప్రోలు రమణయ్య బుడ్డి సూర్య ప్రకాష్ శంకర్రావు బర్రె ,సుధాకర్ చంద్రకళ ఇమాంబి నాదెండ్ల కృష్ణ ఓర్సు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం చేస్తే ఒక్కరోజు అకలి మాత్రమే తీరుతుంది అదే విద్యాదానం చేస్తే వారి జీవితమే మారిపోతుంది ఎమ్మెల్యే వసంత





ఐ ఎన్ బి టైమ్స్ మైలవరం ఏప్రిల్ 20 :
ఇచ్చిన మాట మీద నిలబడి నిరుపేద అడబిడ్డల ప్రతిభకు పట్టం కట్టిన నాయకుడు మైలవరం శాసనసభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత కృష్ణ ప్రసాదు నాలుగు నెలల కిందట కుంటముక్కల గ్రామంలోని గురుకులం పాఠశాలను ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు అకస్మికంగా తనిఖీ చేశారు.అ సమయం లో ఇక్కడ విద్యనభ్యసిస్తున్న నిరుపేద అడపిల్లల పరిస్థితులను స్వయంగా గమనించి చలించి పోయారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. కుంటముక్కల లోని గురుకుల పాఠశాల పరిస్థితులను వివరించారు. నిరుపేద అడబిడ్డల కోసం ఏర్పాటుచేసిన గురుకుల పాఠశాల అభివృద్ధి కోసం వివిధ శాఖల ద్వార రూ 5 కోట్ల రూపాయల నిధులు మంజారు కోసం కృషి చేశారు. అంతే కాకుండా గురుకుల పాఠశాలను దత్తత తీసుకుని తన సోంత పరిశ్రమకు చెందిన సియస్ఆర్ ఫండ్స్ మరో కోటి రూపాయలు కేటాయించి గురుకుల పాఠశాల లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. కేవలం నాలుగు నెలల్లోనే గురుకుల పాఠశాల రూపురేఖలు మారిపోగా రాబోయే విద్యా సంవత్సరం కోసం ప్రణాళిక సిద్ధం చూస్తున్నారు.

షుమారు నాలుగు దశాబ్దాల కిందట 1988 లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు హయాంలో కుంటముక్కల గ్రామంలో గురుకుల పాఠశాల ఏర్పాటు కోసం అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి గా ఉన్న మన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు తండ్రి వసంత నాగేశ్వరరావు చేసిన కృషి వలనే ఇక్కడ గురుకుల పాఠశాల ఏర్పాటైంది కాగా అకస్మిక తనిఖీకి వచ్చిన సమయం లో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ తాను అడపిల్లల పక్షపాతి అని పేద అడబిడ్డల చదువు కోసం తాను ఎల్లప్పుడు ముందుంటానని త్వరలో జరగనున్న ఇంటర్ పరీక్షల్లో 925 మార్కులు సాధించిన వారందరికి నగదు ప్రోత్సాహక బహుమతులు ఇస్తానని ప్రకటించారు.

ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు ఇచ్చిన స్ఫూర్తి తో కుంటముక్కల లోని గురుకుల పాఠశాల లో ఇంటర్ చదివే 259 మంది అడబిడ్డలు పోటీ పడి చదివి వారిలో 127 మంది అడబిడ్డలు 925 కు పైగా మార్కులు సాధించారు.

ఇచ్చిన మాట ప్రకారం సోమవారం నాడు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు శీరీష దంపతులు, జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక శాఖ చైర్మన్ తేజస్వీని పోడపాటి, కూటమి నాయకులు సమక్షంలో కుంటముక్కల గురుకుల పాఠశాల లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమం లో గురుకుల పాఠశాలల పరిధిలోనే రాష్ట్ర స్దాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన కుంటముక్కల గురుకుల పాఠశాల కు చెందిన ఐదుగురు అడపిల్లలకు నగదు ప్రోత్సాహకంగా ఒక్కోక్కరికి రూ 20 వేల రూపాయలు నగదు ప్రోత్సాహకం అందజేశారు. అనంతరం ఇచ్చిన మాట ప్రకారం 925 మార్కులు సాధించిన 127 మంది అడపిల్లలకు ఒక్కొక్కరికి రూ 5 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని కలెక్టర్ లక్ష్మీషా చైర్మన్ తేజస్వీనితో కలిసి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు శీరీష దంపతులు స్వయంగా అందజేశారు. ఈ సందర్బంగా 976 మార్కులు సాధించి రాష్ట్ర స్దాయి లో ఉత్తమ ప్రతిభ చూపిన భవ్యశ్రీ మాట్లల్లో వసంత కృష్ణ ప్రసాదు లాంటి మహిళా పక్షపాతి అడపిల్లల తండ్రి మైలవరం ఎమ్మెల్యే గా ఉండటం మా లాంటి నిరుపేద అడబిడ్డల అదృష్టమన్నారు. ఎక్కడ నుంచో ఇక్కడకు చదువుకోవడం కోసం వచ్చిన మాలాంటి అడపిల్లలకు తండ్రిగా అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు కి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

కలెక్టర్ లక్ష్మీషా మాట్లాడుతూ... ఎన్టీఆర్ జిల్లా పరిధిలో నిరుపేద అడబిడ్డల కోసం ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షణీయమని ఇది చాలా స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం అని కోనియాడారు

సాంస్కృతిక శాఖ చైర్మన్ పోడపాటి తేజస్విని మాట్లాడుతూ.

అడబిడ్డల చదువు కోసం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు చేస్తున్న కృషి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పట్ల చూపుతున్న చొరవను కోనియాడారు.

# 76 వసంతంలోకి అడుగుపెట్టి న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..

**76 అడుగుల కటౌట్ కి పాలాభిషేకం చేసిన టిడిపి శ్రేణులు**



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 20సోమవారం తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఋణ దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ర్యాలీగా ఎన్టీఆర్ భవన్ కు చేరుకొని 76 అడుగుల కటౌట్ కు డ్రోన్లద్వారా పూలాభిషేకం చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, అరవింద్ కుమార్ గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శులు నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోత్స్న ఇతర రాష్ట్ర నాయకులు, తెలుగుదేశం కుటుంబసభ్యులతో కలిసి పాల్గొని చంద్రబాబు నాయుడు పాలనలో తెలంగాణ ఎలా అభివృద్ధి చెందింది, హైదరాబాద్–సైబరాబాద్ విస్తరణ ద్వారా నేటి తెలంగాణ యువతకు ఉద్యోగ వ్యాపార అవకాశాలు సృష్టించిన విధానాన్ని నెమరువేసుకోవడం జరిగింది. తెలంగాణ లో సామజిక సమతౌల్యం, వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు సమ న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీ పునర్జీవం అవసరాన్ని ప్రజలకు తెలియపరచాల్సిన అవసరం ఉంది పెద్ది హేమలత కిషోర్.

## కె.పి.హెచ్ బి టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 20 తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబా బు నాయుడు జన్మదినాన్ని పురస్కరిం చుకొని, కే పి హెచ్ బి 114 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, జే ఎన్ టి యు సర్కిల్ లోని ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి, రమ్యా గ్రౌండ్ వరకు ర్యాలీగా వెళ్ళి కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు, మజ్జిగ ప్యాకెట్లు పంచినాము మరియు వినాయక గుడి దగ్గర మజ్జిగ, అరటిపండ్లు, పూతరేకులు పంచి పుట్టినరోజు సంబరాలు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అనంతరం వసంత నగర్ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, శివ సత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, చిరుమామిళ్ల ఉమ, సుబ్బారావు, జాస్తి రమాదేవి, చందరావు, రామకృష్ణ, దొప్పలపూడి మదన్మోహన్, కిషోర్ కొత్రపాటి, చెరుకూరి రవి, పవన్ మార్ని, దొరబాబు, సాంబశివరావు, ఆనందరావు, కోటి, కొండల్ రావు, విక్రమ్ సింహా, సాయి, మణికంఠ వర్మ, వెంకట్, రాజా, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో ఘనంగా నారా చంద్రబాబు జన్మదిన వేడుకలు

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఏప్రిల్ 20 :
నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్, మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి భారీ కేక్ కట్ చేసి చంద్రబాబు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రైతుపేట పార్టీ కార్యాలయంలో కూడా వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ -- "నాలుగు దశాబ్దాలుగా తెలుగుజాతిని ఉన్నతస్థానంలో నిలబెట్టిన విజనరీ నాయకుడు చంద్రబాబు నాకు, కోట్లాది యువతకు ఆదర్శం. ప్రజాసేవ, అభివృద్ధి పట్ల మా సంకల్పాన్ని ఆయన మార్గం బలపరుస్తోంది. ఆయనకు ఆయురారోగ్యం కలగాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.వేడుకల అనంతరం సౌమ్య నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్లో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అలాగే నందిగామ సబ్ జైల్లో ముద్దాయిలకు పండ్లు అందజేయడం ద్వారా సేవా కార్యక్రమాలకు మరింత ప్రత్యేకతను చేర్చారు.ఈ కార్యక్రమాలలో వివిధ రాష్ట్ర కార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కూటమి నేతలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను మరింత అర్థవంతంగా మార్చారు.

# శ్రీసిటీలో అపోలో హెల్త్ కేర్ సేవలు విస్తరణ



ఐ ఎన్ బి టైమ్స్ శ్రీ సిటీ ఏప్రిల్ 20: ఆరోగ్య వైద్య రంగంలో దేశంలో పేరుగాంచిన అపోలో హాస్పిటల్స్ సంస్థ శ్రీసిటీలో ఆధునిక సాంకేతికత ఆధారిత ఆరోగ్య సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించింది.ఇప్పటివరకు పెద్ద పట్టణాలకే పరిమితమైన నాణ్యమైన వైద్య సేవలను పరిశ్రమలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబా టులోకి తీసుకురావడమే తమ లక్ష్యంగా సంస్థ వెల్లడించింది.అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాప కుడు ప్రతాప్ సి రెడ్డి దీనిపై స్పందిస్తూ, ఆరోగ్యవంతమైన సమాజమే దేశ అభివృద్ధికి పునాది అన్నారు. ఆసుపత్రుల పరిమితులను దాటి ప్రజల దగ్గరకు వైద్య సేవలను తీసుకెళ్లడం తమ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. శ్రీసిటీలో సేవల విస్తరణ ద్వారా పరిశ్రమలతో పాటు పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలతో పాటు శ్రీ...

# గ్రద్దగుంట గ్రామంలో పక్షవాతంతో 18 నెలల నుండి మంచానపడ్డ దిండు సుబ్రహ్మణ్యం

- వీధన పడ్డ కుటుంబం, దాతల కోసం ఎదురుచూపు
- తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గండవరం రమేష్ రెడ్డి చొరవతో ఆర్థిక సాయం



ఐ ఎన్ బి టైమ్స్ తడ ఏప్రిల్ 20:తిరుపతి జిల్లా తడ మండలం గ్రద్దగుంట గ్రామంలో గత 18 నెలల నుండి పక్షవాతంతో మంచా నపడ్డ దిండు సుబ్రహ్మణ్యం ను తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గండవరం రమేష్ రెడ్డి తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురవం బాబు సహకారంతో దిండు సుబ్రహ్మణ్యం ఇంటికి వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. దిండు సుబ్రహ్మణ్యం కు మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని సిమ్స్ హాస్పిటల్ కు వెళ్లాలని అందుకుగాను కాంగ్రెస్ పార్టీ దిండు సుబ్రహ్మణ్యం కు అండగా ఉంటుందని, కంగన్ ఎనర్జిటిక్ వాటర్ 5 లీటర్ల క్యాన్ ప్రతిరోజు అందజేస్తామని, అధికారులతో మాట్లాడి పెన్షన్ వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని ధైర్యం చెప్పి, ఆర్థికంగా ఆదుకొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా, తడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అపార్ట్మెంట్ సెల్లార్లో మంటలు

## ఫైర్ సిబ్బంది రాకతో తప్పిన ముప్పు

హైదరాబాద్,ఏప్రిల్20 గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం అగ్నిప్రమాదం సంభవించింది. అపార్ట్మెంట్ సెల్లార్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అపార్ట్మెంట్ మొత్తం దట్టమైన పొగ అలముకుంది. ఈ ఘటనలో ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. బిల్డింగ్ సెల్లార్లో షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.ఈ ప్రమాదంలో సెల్లార్లోని 15 ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. తీవ్ర అస్వస్థతకు గురైన ఇద్దరిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.